



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు 10


## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

– ఇంఛార్జి ఎంపిడివో గణపతి



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు07): ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలని ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి లబ్దిదారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఎంపిడివో గణపతి మాట్లాడుతూ పర్వతాపూర్ గ్రామానికి మొత్తం 21 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 20 ఇండ్లు బేస్‌మెట్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. అలాగే మండలానికి మొత్తం 495 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అందులో 363 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, వీటిలో 92 ఇందిరమ్మ ఇండ్లు బేస్‌మెట్ వరకు నిర్మాణం పూర్తి కాగా, లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో ఒక లక్ష రూపాయల చోప్పున జమ అయ్యాయని, మరో 9 ఇందిరమ్మ ఇండ్లు రూఫ్ లేవల్ వరకు పూర్తి అయ్యాయని వివరించారు. అనంతరం గ్రామంలోని రైతులకు 300 టేకు మొక్కలను ఆయన అందజేశారు. ప్రతి గ్రామంలో తప్పని సరిగా 8వేల మొక్కలను నాటాలని అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జరుగుతున్న ఓటరు లిస్టుల సవరణను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి మల్లేష్ గౌడ్, పీఆర్ ఎఈ మధు, పంచాయితీ కార్యదర్శి సురేఖ తదితరులు పాల్గోన్నారు.

## టిమ్స్ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

- డిసెంబర్ 2025లో పూర్తి లక్ష్యం
- వైద్య పరికరాలకు అనుగుణంగా 7 అంతస్తుల నిర్మాణం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 7):** అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న వెయ్యి పడకల సామర్థ్యం గల టిమ్స్ ఆసుపత్రి పనులను గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి ఇంజనీరింగ్ అధికారులను పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రి భవనం మొత్తం 7 అంతస్తుల్లో నిర్మాణం జరుగుతుందని, డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని కొనసాగుతుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇంకా ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయో, పురోగతి దశల గురించి వివరించారని అధికారులు తెలిపారు.

**నర్సింగ్ కాలేజ్ స్థలంపై వివరాలు కోరిన కలెక్టర్**

ఆసుపత్రికి అనుబంధంగా నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారో అడిగి తెలుసుకున్న కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులపై సంబంధిత శాఖల కార్యదర్శులతో చర్చిస్తానని తెలిపారు.వైద్య సేవలకు అవసరమైన ఆధునిక పరికరాలను అమర్చేందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ నిర్మాణం కొనసాగుతోందని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి..

## బీసి రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

- అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నా వృద్దులు, వితంతువులు, దివ్యాంగులకు ఇస్తామన్న పెన్షన్ల ఊసే లేదు
- మండలానికి సాగునీరందించే కెఎల్ఐ ఉపకాలువ నిర్మాణాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కార్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి
- బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): వృద్దులు, వితంతువులకు ఇచ్చే నెలవారి పెన్షన్లు 2వేల నుండి 3వేల రూపాయలు, దివ్యాంగుల పెన్షన్లను 6వేల రూపాయలకు పెంచుతామని 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు హామి ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నా నేటికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుతామన్న పెన్షన్ల ఊసే ఎత్తడం లేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్‌లు విమర్శించారు. మిగతా 2లో

## టీచర్లు లేకుండా విద్యాబోధన ఎలా...?

- డిజిటల్ క్లాసులో డౌట్‌లు ఎవరు పరిష్కరిస్తారు...?
- టీచర్లను నియమించాలని పరిగి గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థినిల ఆందోళన

2 లో



## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పరిగి, పూడూరు కాంగ్రెస్ నాయకులు...



పరిగి.మేజర్‌న్యూస్(ఆగస్ట్ 07) పరిగి నియోజక వర్గం లోని పరిగి, పూడూరు మండలంలోని కాంగ్రెస్ నాయకులు పలువురు తెలంగాణ భవన్ లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మిగతా 2లో

### ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి..

# బీసి రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్





**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను విస్మరించి నేడు బీసి రిజర్వేషన్ల పేరుతో ప్రజలను కాంగ్రెస్ సర్కార్ మభ్యపడుతున్నట్లు వారు మండిపడ్డారు. ఈమేరకు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచుతామన్న పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కండె హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, మండలపార్టీ ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, ఎర్కలి కాటంగౌడ్, బిజెపి మండల కార్యదర్శి గజ్జె నిరంజన్‌గౌడ్, వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి, కాసుల వెంకటేష్‌లు మాట్లాడుతూ పెంచుతామన్న ఆసరా పెన్షన్లను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మాడ్గుల మండలానికి సాగునీరు అందించే కెఎల్ఐ ఉప కాలువ నిర్మాణాన్ని సైతం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో మైనార్టీలను చేర్చి బీసిలకు నష్టం చేకూర్చాలని చూస్తున్నట్లు ఆరోపించారు. ఇచ్చిన హామిలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్‌కు రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వినయ్‌సాగర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాలకూర్ల రఘుపతిగౌడ్, ఇరివెంటి భూపేష్‌చారి, దామర్ల అశోక్ ప్రజాపతి, బిక్షపతి, వెంకన్న, ఆదిమల్ల గిరి తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన బొల్గం కొండల్‌గౌడ్ అకస్మికంగా మృతి చెందడం జరిగింది. కొండల్‌గౌడ్ మృతి విషయం ఉప్పల వెంకటేష్ అనుచరుడు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పబ్బ సంపత్‌కుమార్ ద్వార తెలుసుకున్న ఉప్పల ఆరిటబుల్ ట్రస్టు చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర మీషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, స్థానిక మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కు తెలుపగా కొండల్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆరుడ సభ్యులు ఉదయ్ శంకర్, నాయకులు తిరుపతయ్య, శేర్‌గౌడ్, రవిగౌడ్, పబ్బ సంపత్, కేశవులు గౌడ్, నాగరాజుగౌడ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ మంజులకు ఘన సన్మానం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : మండలంలోని ప్రతి గ్రామంలో భూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చోరువచుపుతూ రైతుల సమస్యలను పరిస్కరిచే విధంగా పనిచేస్తూ మండల ప్రజల మన్ననలను చూరగోన్న ఆర్ఐ మంజూల హైదరాబాద్ జిహెచ్‌ఎంసిలో డిప్యూటి తహసిల్దార్‌గా పదోన్నతి పొంది బాధ్యలు చేపట్టనున్న సందర్భంగా గురువారం మండల ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యాక్షులు ఎన్నేండ్ల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మనుముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవచేయాలని కోరారు. తాను నిస్వార్థంగా ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జు తహసీల్దార్ సంతోష్, తలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ మాజీ అధ్యాక్షులు ఎన్నేండ్ల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, మహేష్, శ్రీనివాస్, గణేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు కార్నియల్ న్యూరోటైజేషన్‌లో గ్లోబల్ గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ప్రపంచంలో కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్స నిర్వహించే కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ 2019 నుంచి 40 పైగా ఈ తరహా శస్త్రచికిత్సలు నిర్వహించింది. అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసింది. ఈ విధానంలో న్యూరోట్రోఫిక్ కెరటిటిస్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశలు కలిగించింది. ఈ వ్యాధికి గతంలో ఉపశమన చికిత్స మాత్రమే నిర్వహించేవారు. 'కార్నియల్ న్యూరోటైజేషన్' ఒక ప్రత్యేకమైన మైక్రోసర్జికల్ టెక్నిక్. ఇది సహజంగా నరాల సరఫరా కోల్పోయిన కార్నియాకు (కంటి పొర) మళ్లీ అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా ఉంటుంది. కార్నియా అనుభూతి కోల్పోతే కంటికి ఇరిటేషన్, గాయం జరిగినా గుర్తించలేని స్థితి ఏర్పడుతుంది. దీంతో సహజ రక్షణ ప్రతి చర్యలను ప్రభావితం చేస్తుంది. పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం వంటి చర్యలు ప్రభావితం అవుతాయి. ఈ అనుభూతి కోల్పోవడం అనేది పుట్టుకతో లోపం, గాయం, న్యూరోసర్జరీ తర్వాత నరాల డ్యామేజ్ వల్ల కలగవచ్చు.ఈ శస్త్రచికిత్స ప్రక్రియలో మైక్రోసర్జరీ టెక్నిక్ ఉపయోగించి ముఖం (ప్రత్యేకంగా నుదురు), కాలి భాగాల నుంచి ఆరోగ్యకరమైన స్పర్శ నరాలను తీసుకుని కార్నియా సమీపానికి జోడించడం జరుగుతుంది. కొన్ని నెలల వ్యవధిలో ఈ నరాలు కార్నియాలోకి ప్రవేశిస్తాయి. అనంతరం ఆ అనుభూతిని తిరిగి లభిస్తుంది. ఈ విధంగా మళ్లీ పొందిన అనుభూతి వల్ల పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం, గాయాల మానడం వంటి కంటి సహజ క్రియలు యథాతథంగా జరుగుతాయి. ఇది కంటికి సాంత్వన కలిగించడమే కాక, దృష్టిని కాపాడడంలో కూడా సహాయపడుతుంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కార్నియల్ న్యూరోటైజేషన్ విధానం ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే, ఇందులో ప్రత్యేక నైపుణ్యం, ఆధునిక సాంకేతికత, విప్లవాత్మక చికిత్స అమలు ఒకేచోట ఉంటాయి. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోని అరుదైన కేంద్రాలలో ఒకటి. ఇక్కడ కార్నియల్ నిపుణులు, న్యూరోసర్జన్లు, ఆక్యులోప్లాస్టిక్ సర్జన్లు, అనస్థీషియాలజిస్టులు, న్యూరాలజిస్టులు, సహాయక సిబ్బంది ఒకేచోట పని చేస్తారు.ఈ రకమైన సమగ్ర నైపుణ్యం ఒకే సంస్థలో లభించడం చాలా అరుదు. దీంతో అత్యంత క్లిష్టమైన సూక్ష్మ శస్త్రచికిత్సలు, నరాల బదిలీ ప్రక్రియలు సజావుగా నిర్వహిస్తున్నారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ దేశంలో 2019 నుంచి ఇప్పటివరకు 40 పైగా కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించింది.

## శిశువులకు ముర్రు పాలు పట్టించాలి



కొందుర్గు, మేజర్ న్యూస్ (ఆగస్టు07): అప్పుడే పుట్టిన శిశువులకు ముర్రుపాలు పట్టించాలని ఐసీడిఎస్ సూపర్ వైజర్ జ్యోత్న్న అన్నారు. గురువారం మండల పరిధిలోని మహాదేవ్‌పూర్, భైరంపల్లి, ఉత్తరాస్‌పల్లి, టేకుపల్లి, ముట్పూర్ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జ్యోత్న్న మాట్లాడుతూ చిన్నారులకు తల్లి పాలు అమృతంతో సమానమని, ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుం దనిఅన్నారు. బాలింతలు తప్పని సరిగా పోషకాహరం తీసుకోవాలని, ప్రతి నిత్యం భోజనంలో ఆకు కూరలు తీసుకోవాలని, వీటితో పాటు పాలు, పండ్లు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్ వాడీ టీచర్లు శారద, వినోద, అనురాధ, భారతి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లు లేకుండా విద్యాబోధన ఎలా...?



పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07). రెసిడెన్షియల్ స్కూల్ లో మాథ్స్ ,కెమిస్ట్రీ టీచర్లు లేకుండా ఎన్ని రోజులు విద్యాభోదహన చేస్తారని వెంటనే టీచర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ పరిగి పట్టణంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు గురువారం తరగతులు బహిష్కరించి పాఠశాల ఆవరణలో చేస్తూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుతున్నా మాథ్స్ ,కెమిస్ట్రీ సబ్జెక్ట్ టీచర్లను నియమించలేదు విద్యార్థులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. ఫ్యాకల్టీని నియమించకుంటే హైవే రోడ్డుపై ధర్నా చేసి తమ నిరసనను తెలియజేస్తామని హెచ్చరించారు. డిజిటల్ క్లాసులు విని సర్దుకుపోవాలని టీచర్లు చెప్తున్నారని నెలల తరబడిగా చెప్పి మాకు విద్యాభ్యాసం అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ క్లాసుల్లో వింటే మా డౌట్లు ఎవరు పరిష్కరిస్తారని టీచర్లను ప్రశ్నించారు. రెండు నెలలుగా కాలయాపన చేస్తున్నారే తప్ప ఫ్యాకల్టీ నియమించడంలో అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. మాకు ఫ్యాకల్టీ నియమించేంతవరకు తరగతులకు వెళ్లేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఇప్పటికే సగం సబ్జెక్టు పూర్తి కావాల్సి ఉండగా ఇంకా ఆది లోనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ విద్యార్థులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో ఈ విషయం సమావేశం జరిగిందని తెలిపారు. సమస్యను వినతి పత్రం ఇవ్వాలని, విద్యార్థులు ఇలా ధర్నాలు చేయకూడదంట సూచించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ఫ్యాకల్టీ నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పరిగి, పూడూరు కాంగ్రెస్ నాయకులు...




**మొదటిపేజీ తరువాయి...** బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు అందజేస్తుంది

- విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్
- ఎస్ఎల్బిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అసిస్టెంట్ కల్లెక్టర్ హర్ష్ చౌదరిల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్‌ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు.
ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టైలెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాల ంలో పౌష్టికాహారాన్ని అందిం చాల న్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాల న్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు తదితరులు ఉన్నారు.



# భవిష్యత్ తరాలకు ఉపయోగపడే చిత్రం కలివివనం

## సినీ నటుడు బిత్తిరి సత్తి(రవి) చేవెళ్లలో కలివివనం చిత్రం సాంగ్ రిలీజ్

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విదంగా కలివి వనం సినిమాను రూపొం దించారని, ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని సినీ నటుడు బిత్తిరిసత్తి (రవి) అన్నారు. చేవెళ్ల మండలం(గుండా ల) గ్రామ వాస్తవ్యులు పోలీస్ మల్లికార్జున్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి నిర్మాతలుగా ఏఆర్ క్రియేషన్స్ లో రూపొం దించిన కలివి వనం చిత్రం సాంగ్ ను గురువారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ చిత్రం డైరెక్టర్ దర్శకుడు రాజ్ నరేంద్ర, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు లు బండారు ఆగిరెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షు లు అత్తెల్లి అనంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశా రు. బిత్తిరీ సత్తి మాట్లాడు తూ... కలివివనం చిత్రం విద్యార్థులకు ఉపయోగ పడే చిత్రమన్నారు. ఈ చిత్రం ప్రకృతి ఎలా కాపాడు కోవాలో... చెట్లు కొట్టొద్దు మొక్కలు నాటాలనే లక్ష్యంతో తీయడం



జరిగిందన్నారు. కలివివనం చిత్రం కుటుంబ సమేతంగా చూడాల్సిన చిత్రమన్నారు. ఈ కార్యక్రమంలో నటి నాగదుర్గ, సీనియర్ నటుడు గాంధీ, చిత్ర యూనిట్ బృందం పాల్గొన్నారు.



# భూభారతి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 7):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు.
గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు అని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు,క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసినవన్నీ తక్షణమే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. సక్సేషన్,పెండింగ్ మ్యుటేషన్,పిఓపి,డి.ఎస్. లాంటి



అన్ని పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని,పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిం దిగా ఆదేశించారు.దరఖాస్తుల తిరస్కరణను స్పష్టమైన కారణాలతో రికార్డు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సజీదా బేగం,డి టి, సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు

- తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 07)** కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, విద్యార్థులకు గురువారం తాండూర్ డిఎస్పి బాలకృష్ణరెడ్డి ఆదేశాల మేరకు షీ టీం సేవలపై కేజీబీవీ పాఠశాలలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులపై హింస, ఈవ్‌టీజింగ్,సైబర్ క్రైంలకు ఎవరైనా గురైనట్లయితే షీ టీంలను సంప్రదించాలన్నారు.అపరిచిత వ్యక్తులకు నంబర్లు ఇవ్వకూడదని సూచించా రు. ఏదైనా ఇబ్బంది తలెత్తితే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. మహిళలు పిల్లలు యువత అపరిచితులతో చాలా జాగ్రత్తగా ఉండాలి అని, వారు ఎప్పుడూ వ్యక్తిగతీకరించిన సమాచారాన్ని పంచుకోకూడదు అని ఛాటిం గ్ ఫోటోలు చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకోకుడదని, తెలియని వ్యక్తుల నుండి స్నేహితుల అభ్యర్థనలను అంగీకరించవద్దు అని పాఠశాల విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఎస్ఐ విఠల్,పోలీస్ సిబ్బంది కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఓ మంగమ్మ, ఉపాధ్యాయ బృందం కృష్ణవేణి గీతరాణి,మమత రంజిత,షి టీమ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేపిఆర్ఐటిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాఫిటేరియాను ప్రారంభించిన చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



క్యాఫిటేరియాను ప్రారంభిస్తున్న చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07) :** విద్యార్థులకు, సిబ్బందికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కళాశాలలో క్యాఫిటేరియాను ప్రారంభించడం జరిగిందని కెపిఆర్ఐటి చైర్మన్, జనగాం డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ లోని కెపిఆర్ఐటి కళాశాలలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన క్యాఫిటేరియాను గురువారం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇందులో ఆటోమేటిక్ రోటి మేకర్, కోల్డ్ స్టోరేజ్, ఆటోమేటిక్ డిష్ వాషర్ గదులు, ఇంకా అనేక రకాల ఆహార స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు అధ్యాపకులు నాణ్యమైన ఆహారం పొందడానికి దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిఆర్ఐటి వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శి కొమ్మూరి రాకేష్, డైరెక్టర్ స్ట్రాటజీ కొమ్మూరి దివ్య, డైరెక్టర్ డాక్టర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, జివికె రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు,, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి...



**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 7):** ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి ఓ రైతు మృతి చెందిన ఘటన వికారా బాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని మేడికొండ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..కురువ మల్లయ్య(55) రోజు మాదిరిగా సాయంత్రం పొలానికి వెళ్లగా అదే సమయంలో భారీ వర్షం కురిసింది. పొలం నుండి ఇంటికి వెళ్లే దారిలో వాగు రావడంతో తన పంట పొలం నుండి కాకుండా వేరే ఇతర రైతుల పొలం నుండి వెళ్తుండగా వారు పొలం చుట్టూ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వైర్ తగిలి ఈ ప్రమాదానికి ప్రమాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఇంటికి వెళ్తుండగా పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి చెందిన తెలుగు సత్తెమ్మ పొలం వద్ద అతను అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య శివనీలను తనకు విద్యుత్ షాక్ తగిలింది రా వద్దని హెచ్చరించడంతో ఆమె వెనక్కి తగ్గి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది.స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నులిపురుగుల నివారణతోనే చిన్నారుల ఆరోగ్య ఎదుగుదల

- ఈనెల 11న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో 1 నుండి 19యేండ్ల పిల్లలందరికి ఆల్బెండాజోళం మాత్రలు వేయాలి
- వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీలు, పంచాయతి కార్యదర్శులకు అవగాహన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మోహన్, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07):ఆకలి మందగించడం, తరుచు కడుపునొప్పి, రక్తహీనత వంటి సమస్యల బారినపడకుండ యేడాది నుండి 19యేండ్ల వయస్సులోపు చిన్నారులందరికి ఆల్బెండాజోళం మాత్రలు మింగించాలని మాడ్గుల మండల ఇంచార్జ్ ఎంపిడిఓ, మండల పంచాయతి అధికారి వేజన్న, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు మోహన్‌లు సూచించారు. ఈనెల 11న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాడ్గుల, ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలు, తాండాలు, పాఠశాలల చిన్నారులకు విధిగా ఆల్బెండాజోళం మాత్రలు ఇచ్చేలా వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఆశాకార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ సమావేశభవనంలో గురువారం నులిపురుగునివారణకు ఆల్బెండాజోళం మాత్రల పంపిణిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి వైద్యులు మోహన్, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, పిఆర్ ఏఈ కృష్ణయ్య, వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపిడిఓ మాట్లాడుతూ జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని విజయంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. అదేవిధంగా వైద్యులు మోహన్ మాట్లాడుతూ ఈనెల 11న నులిపురుగు నివారణ మాత్రలు తీసుకోలేని పిల్లలకు తిరిగి ఈనెల 18న మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు ముద్దం కృష్ణ గౌడ్, పోలె జగన్, లాలయ్య, ఆదిమల్ల వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్లు చంద హైమావతి, సూపర్‌వైజర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి

- బీజేపీ నాయకులు శ్రీరాములు యాదవ్
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి
- వలస వచ్చిన నేతలకు కుర్చీల కొట్లాట తప్ప మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై ధ్యాస లేదు
- మీ వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం ఇక్కడి కార్యకర్తలను బలి చేయకండి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 7): కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి అవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు . గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదీష్ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో నిర్వహించినటువంటి ఎత్రికా విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అదనంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధుల ద్వారా మహేశ్వరం, కందుకూరు మండలాలకి 1కోటి 25 లక్షల నిధులను కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చొరవతో రాచులూరు నుండి పటేల్ గూడ వరకు అలాగే కొంగరకలాన్ నుండి మీర్ఖాన్ పెట్ వరకు దాదాపుగా 62 కోట్ల రూపాయలు రోడ్ల కోసం కేటాయించి పనులను పూర్తి చేయబోతున్నామని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే ఇక్కడి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాత్రం కుర్చీల కోసం కొట్లాడుతున్నారని తమ వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం ఈ ప్రాంత కార్యకర్తలను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో కోటి 52 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు బిజెపికి గ్రామాలలో ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఆ నిధులను మంజూరు చేయకుండా ఆపేశారని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీలు కూడా అభివృద్ధిపై ధ్యాస పెట్టాలని,అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై స్పందించాలని,అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి యాదయ్య గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి నాయకులు పంతు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు రఘుపతి గౌడ్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, పరమేష్, జంగయ్య, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, చింటూ, బూత్ అధ్యక్షులు సత్యం, శివ, రాఘవేందర్, రాజు నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

### మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 07): సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ ఆగస్టు 19 నుంచి 22 జరిగే రాష్ట్ర మహాసభల గోడపత్రికను గురువారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజలు,కార్మికుల అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి కోసం జరగవలసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్ పోరాటాలు అనేక విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి మహాసభ ఒక వేదికగా జరుగుతాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ, కే ప్రవీణ్, శ్రీరామ్, శివ, నరేష్, రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించి చేనేత వృత్తిని కాపాడుకుందాం

### ఘనంగా చేనేత దినోత్సవం: మన్న రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):చేనేత వస్త్రాలను ధరించి, చేనేత వృత్తిని కాపాడుకోవాలని రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్నరవికుమార్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, రాష్ట్ర చేనేత విభాగం జనరల్ సెక్రటరీ అంకం శ్రీనివాస్, మన్న రవికుమార్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చేనేత ప్రాచీన వృత్తిని గుర్తించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట చేనేత కళాకారులకు నగదు పురస్కారంతోపాటు, ప్రశంసా పత్రం, మేమెంటో అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ కరుణశ్రీ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ బోల్ల వెంకటేశ్వర్లు, వేముల విష్ణు, సురపల్లి మార్కండేయ, సింగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల11 నుండి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 07) : ఈనెల 11 నుంచి 18వ తేదీ వరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వైద్యాధికారిణి మంజుల దేవి సూచించారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్ లు, మండల పరిషత్ సిబ్బందికి, అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1సం చిన్నారులం మొదలుకొని 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల కు తప్ప కుండా ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వాలని మంజులా దేవి సూచించారు. తల్లితండ్రులు, ప్రభుత్వ ,ప్రైవేటు, విద్యాసంస్థల వారు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డా. మైమున బేగం, ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ రహీం, తహసిల్దార్ లలిత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి రేఖ, విద్యా శాఖ ,మున్సిపల్ అధికారులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘమిత్ర పాఠశాలలో రక్షాబంధన్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07) సంఘమిత్ర పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యం. ఈ కార్యక్రమానికి నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇటమోని లక్ష్మమ్మ కుటుంబానికి గురువారం పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తాంద్ర విష్ణువర్ధన్‌రెడ్డి 2 లక్షల ఎల్ఓసి ప్రొసీడింగ్‌ను అందజేశారు. లక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా కుటుంబసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని ఆర్థిక సహాయం కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి లక్ష్మమ్మ చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. నాయకుల నుంచి ప్రొసీడింగ్ అందుకున్న లక్ష్మమ్మ కుటుంబసభ్యులు ఎమ్మెల్సీకి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొసీడింగ్ అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, దినేష్‌సాగర్, మల్లేష్, నరేందర్, మల్లేష్‌యాదవ్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు





భారీగా బిఆర్ఎస్ భవన్‌కు వెళ్లిన శ్రేణులు..

**పూడూర్,మేజర్‌న్యూస్(ఆగస్టు7:)** ప్రభుత్వ పథకాలపై విరక్తి చెంది బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో మాజీ సొసైటీ చైర్మన్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ తాజుద్దీన్,పూడూర్ మాజీ సర్పంచ్ గోపాల్,పెద్ద ఉమ్మెంతాల్ మాజీ సర్పంచ్ శంకరయ్య, తిరుమలాపూర్ బాలు వారి అనుచరులు 200మంది పార్టీలో కలిశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన్నెగూడ లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు అజీముద్దీన్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దయాకర్, వినోద్ గౌడ్,నాయకులు ప్రభాకర్ గుప్తా,మహిపాల్ రెడ్డి, వెంకటయ్య,లక్కం సత్యనారాయణ,సిహెచ్ నరసింహ, అంజి రెడ్డి,యువ నాయకులు ప్రవీణ్ కుమార్,హరీశ్వర్ రెడ్డి,పాండు, బాలయ్య శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

- ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్
- ఆర్బిఐ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, జనరల్ మేనేజర్ సతీష్ కుమార్




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్బిఐ అధికారులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, ఆర్బిఐ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, జనరల్ మేనేజర్, సతీష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఎస్బిఐ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని చెప్పారు. వయోపరిమితి 18–50 వరకు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం రూ. 20తొ 2 లక్షల బీమా సదుపాయం అందుతుంది అన్నారు. వయోపరిమితి 18–70 సంవత్సరాలలోపు వారు అర్హులు, అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడి, వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొంది వయోపరిమితి 18–40 సంలు అని తెలిపారు. మరిన్ని ఎస్బిఐ సేవలు ఖాతాదారులు సద్విని యోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎస్బిఐ ఎన్ డబ్ల్యు టు ఎల్ హెచ్ ఓ హైరాబాద్ వినోద్ కుమార్, కస్తూరి డీజీఎం ఛానెల్ మేనేజ్‌మెంట్ నితిన్ కుమార్, రీజనల్ మేనేజర్, ఎస్బిఐ వికారారాబాద్ విద్యాధర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఛానల్ మేనేజ్‌మెంట్ ఏవో సికింద్రాబాద్ సత్య ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వికారాబాద్ జిల్లా బానోత్ యాదగిరి, చీఫ్ మేనేజర్, మండల మినీ బ్యాంక్ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

- టీఎస్‌బీ-పాస్ ద్వారా లైసెన్సులు తప్పనిసరి
- దమ్మాయిగూడ కమిషనర్ హెచ్చరిక

**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 7):**
“మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అభివృద్ధి పనులైనా అనుమతులు తీసుకోకుండా చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవు” అని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటలో హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, మాస్టర్ ప్లాన్ రహదారులు, బఫర్ జోన్‌లపై నిర్మాణాలు చేపడితే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

**బీ–పాస్‌లో అనుమతులు తప్పనిసరి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ బీ–పాస్ విధానం ప్రకారం, మున్సిపాలిటీల్లో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అభివృద్ధికి ముందు అనుమతులు తీసుకోవడం తప్పనిసరి. 75 నుంచి 600 చదరపు గజాల వరకు గల ఇంటి నిర్మాణాలకు స్వీయ ధృవీకరణ పద్ధతిలో తక్షణ అనుమతి లభిస్తుంది.ఇతర నిర్మాణాల కోసం సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారుల పరిశీలన అనంతరం అనుమతులు మంజూరవుతాయి.

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

కానీ, టీఎస్ బీ–పాస్ లేకుండా నిర్మాణాలు చేపడితే నోటీసులు జారీ చేయడం తో పాటు అవసరమైతే కూల్చివేత చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. “ప్రజలు చట్టాలను గౌరవించాలి. నియమ నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తప్పవు” అని ఆయన హితవు పలికారు.

**పౌరులకు విజ్ఞప్తి**

భవన నిర్మాణానికి అనుమతి పొందాలనుకునే వారు https://tsbpass.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలు సమర్పించి, ఫీజు చెల్లించాక టీఎస్ బీ–పాస్ అనుమతి పొందవచ్చు.



సందేహాల నివృత్తికి సహాయం అందుబాటులో అనుమతుల విధానం, ప్రక్రియపై మరిన్ని వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ వెంకట్ రెడ్డి సూచించారు. అవసరమైతే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల సహాయాన్ని పొందవచ్చని తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి...

- కాంగ్రెస్ యువ నాయకుడు కొలుముల రాజు



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 07):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు కొలుముల రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు ఢిల్లీలో పలువురు నాయకులను కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుర్మనీ కృష్ణ. కాంగ్రెస్ యువనాయకుడు కొలుముల రాజు కశిం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్స్ యాప్ సేవలను మున్ముందు మరింత బలోపేతం చేద్దాం....

- తాండూరు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ
- తాండూరులో త్వరలో పెద్ద సమావేశం ఏర్పాటు కు శ్రీకారం
- ట్రాక్స్ అప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధుల వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్ :(ఆగస్టు 07):** భారతీయ రవాణా, పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం శ్రీకారం చుట్టిన ట్రాక్స్ యాఫ్ డిజిటల్ సంస్థ ను అందరికీ మరింత అందుబాటులో ఉండడం కోసం ముందుకు సాగుతున్నట్లు ట్రాక్స్ ఆఫ్ డిజిటల్ సంస్థ ప్రతి నిధులు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోనీ చించొల్లి రోడ్ మార్గంలో గల తాండూరు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో గురువారం నాడు కలిసి పలు విషయాల గురించి చర్చించారు. తాండూరు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బాల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జఫ్ఫార్ లతో, ట్రాక్స్ ఆఫ్ సొల్యూషన్ సౌత్ రిజినల్ బిజినెస్ మేనేజర్. ఎం, కార్తీక్, తెలంగాణ బిజినెస్ మేనేజర్ కుమ్మరి కుమార్, తాండూరు బిజినెస్ ఆఫీసర్ గిర్మి మల్లేశం, తదితరులు పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తాండూరులో త్వరలో ఒక్క పెద్ద సమావేశం ఏర్పాటు చెసి డిజిటల్ సేవలు మరింత విస్తరణ కోసం చర్చిద్దాం అని పేర్కొన్నారు. వివిధ రకాల సేవలను కూడా అందుబాటులోకి తెద్దాం అని వారు పేర్కొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే అమృతం...



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు07):** బిడ్డ పుట్టినప్పుడు నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏ ఇతర పానీయాలు పట్టించకూడదని అంగన్వాడీల సూపర్వైజర్ నాగమణి అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట సెక్టార్ పరిధిలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఆద్రాస్ పల్లి లోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించి, బాలింతలకు గర్భిణీలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. నాగమణి మాట్లాడుతూ...... బిడ్డ పుట్టినప్పుడు నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, దీంతో పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు లలిత,బాలమణి, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి : బిజెఎంసి కమిషనర్




గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 07)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ విధిగా తమ ఇంట్లోని చెత్తను తడి పొడి గా విభజించి చెత్త సేకరించే వారికి ఇవ్వాలని కమిషనర్ శరత్ చంద్ర కోరారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ లో తడి పొడి చెత్త మరియు హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు కమీషనర్ అవగాహన కల్పించారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటిలోని తడి పొడి చెత్తను వేరువేరు డబ్బాలలో వేసి చెత్త సేకరించే వారికి ఇవ్వాలన్నారు. దీంతోపాటు హానికరమైన చెత్తను ఎరుపు రంగు డబ్బాలో వేసి అందజేయాలని సూచించారు. ఇలా చేయడం వలన చెత్త ను రీసైకిలింగ్ చేసి వినియోగంలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ యాదయ్య , ఏ ఇ రాజ్ కుమార్ , శానిటేషన్ ఇన్స్పెక్టర్. వెంకట్ రెడ్డి , వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్.పి.లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 7) : ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఆర్ఎస్ఎస్ జిల్లా సేవ ప్రముఖ్ జీనుకుట్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ. నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనందరం ఈ దేశానికి, ధర్మానికి రక్ష అని అన్నారు. స్థానిక కళాశాల విద్యార్థినిలతో,విద్యార్థులకు రాఖీ కట్టించి రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, రాష్ట్ర నాయకులు గోరేటి భరత్, చెన్నం శెట్టి మల్లేష్, ఎడవల్లి అంజి, నేనవత్ సురేష్ నాయక్, మహేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ మహేశ్వరం నగర నూతన కమిటీ ఎన్నిక

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 7): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో నగరసభ నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో నూతన నగర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సమైక్య కార్యదర్శి కందడి శ్రీరామ్ వీరపట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణలు పాల్గొన్ని మాట్లాడుతూ.. జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నరు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నది అన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దీక్ష భక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు



చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థ నిలిచిందని అన్నారు మహేశ్వరం నగర అధ్యక్షులుగా శ్రీనివాస్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్ నియమితులైనారు. నగర ఉపాధ్యక్షులుగా స్వాతి, హర్ష, నిఖిల్, నగర జాయింట్ సెక్రటరీ సయీద్, ప్రణీత్, అభిలాష్, మనీషా, స్టూడెంట్ ఫర్ సేవ శ్రీకాంత్ , స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ధనుష్ .సోషల్ మీడియా కన్వీనర్ రోహిత్ , కేహిల్ కన్వీనర్ అర్జున్ , నగర కార్యవర్గం ఉదయ్ ,భాను, సాయి కార్తీక్ , మనీష్, ఈ కార్యక్రమం లో విద్యార్థుల పాల్గొన్నారు.

# నేడు కొల్కులపల్లి రామలింగేశ్వరాలయంలో సామూహిక కుంకుమార్చన

**భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): మాడ్గుల మండలం కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 8న సామూహిక కుంకు మార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి తెలిపారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సంద ర్భంగా ఉదయం 11గంటలకు నిర్వహించే సామూహిక కుంకు మార్చన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులంతా తరలివచ్చి అమ్మవారి కరుణకు పాత్రులు కావాలని ఆమె కోరారు. ఈమేరకు కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించనున్న సామూహిక కుంకుమార్చన వివరాలను గురువారం మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

# ఏబీవీపీ నగర కార్యదర్శిగా గంగవరం వినయ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు నగర కార్యదర్శిగా గంగవరం వినయ్ ను ప్రకటించారు.కందుకూరు నగర ముఖ్య కార్యకర్తల కార్యకర్తల సమావేశం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ కళామంచ్ మణికంఠ పాల్గొని మాట్లాడుతూ … జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఏర్పడి 75 సంవత్సరాలకాలంగా దేశంలో లక్షల మంది విద్యార్థుల మధ్య ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని అన్నారు. ఉపాధ్యక్షులుగా అమరేందర్, ధరణి, సంయుక్త కార్యదర్శి లుగా కిరణ్, వరుణ్,ఎ. శివ,దినేష్,రాంచరణ్, కార్యవర్గ సభ్యులుగా నందు, మహేష్, విశ్వనాథ్, ఆకాష్, అచూత్, ప్రణీత్, జశ్వంత్, వినయ్, ఎస్ఎఫ్ డి కన్వీనర్ మణికంఠ, కళామంచ్ కన్వీనర్ గా కార్తీక్, ఎస్ఎఫ్ ఎస్ కన్వీనర్ సాయి తేజ, క్రీడా కన్వీనర్ మణి లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతిప్రసాద్ ,నగర అధ్యక్షులు వెంకటేశ్, కందుకూరు నగర పూర్వ కార్యదర్శి భాను ప్రసాద్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 7): తుక్కుగూడ మున్సిపల్ 10వ వార్డు హెచ్‌పి పెట్రోల్ పంప్ పక్క కాలనీలో మున్సిపాలిటి నిధులతో అండర్ డ్రైనేజీ పనులను గురువారం మాజీ కౌన్సిలర్లు రవి నాయక్ పరిశీలించారు. పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు తెలిపారు. మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్ పనులనీ కూడా పూర్తి చేపిస్తాను అని మాజీ కౌన్సిలర్ రవి నాయక్ తెలియ జేశారు.ప్రజాసమాసాలపై ప్రజలోకి వెల్లి ప్రజల తరుపునా పోరాడుతానని చెప్పారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు...

మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 7): మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో సోసైటి ఫర్ సైబర్ సెక్యూరిటి కౌన్సిల్ (ఎస్.సి.ఎస్.సి) సభ్యులు నీతా వడ్గేరే మరియు సైబరాబాద్ పోలీస్‌ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ అధికారులు వి. నవీన్‌చారి, మల్లేశ్వర్‌రావు, మస్తాన్ వలి, పోలీస్ శివ నాగేశ్వర్‌రావు అధికారుల ఆద్వర్యంలో గురువారం మణికొండ మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిర ంజన్ సహకారంతో 1415మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను గూర్చి వివరించి వారిచే ట్రాఫిక్ నిబంధనలను అనుసరించే విధంగా వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోను పిల్లలు వాహనాలను నడుప కూడదని, ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు



గురికావోద్దని, తల్లిదండ్రులకు పుత్ర శోక సంద్రంలో ముంచరాదని అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్రస్టు ద్వారా బిస్కెట్ ప్యాకెట్లను అందివడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ ఫ్యాక్టరీల భద్రతపై అవగాహన కార్యక్రమం

### జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 7):** జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో "హైరిస్క్ కేటగిరీ ఫ్యాక్టరీల స్వీయ ధ్రువీకరణ & జిల్లా స్థాయి కమిటీల తనిఖీలపై" అవగాహన సమావేశం గురువారం నిర్వహించబడింది. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, కార్మిక భద్రతా నిపుణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ –"రసాయన, ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటుచేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణనష్టం కలిగించాయి. ఇటువంటి ఘటనల పునరావృతం చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా స్వీయ ధ్రువీకరణ, కార్యాచరణ ప్రణాళికలు, ప్రభుత్వ విభాగాల సమన్వయం ద్వారా పారదర్శక తనిఖీలు చేపడుతున్నాం" అని తెలిపారు.

రసాయన, ఫార్మా పరిశ్రమలు మొదటి దశలో తనిఖీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని, ఫ్యాక్టరీ యాజమాన్యాలే మొదట బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వివరించారు. పారిశ్రామిక క్లస్టర్లలో స్థానిక శ్రేణి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలంటూ జిల్లా కమిటీని ఆదేశించారు.

**భద్రతపై రాజీ లేదు**
**– ఫ్యాక్టరీల డైరెక్టర్ వై. మోహన్ బాబు**

"ప్రభుత్వం భద్రత విషయంలో రాజీపడదు. తనిఖీలను వేధింపులు కాకుండా గైడ్‌లైన్‌ల ప్రకారం నిర్మితమైన అవగాహన డ్రైవ్‌ల మాదిరిగా తీసుకుంటాం. భారీ నష్టాలను నివారించేందుకు డిజైన్ స్థాయిలోనే సురక్షితతకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని తెలిపారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన ప్యానెల్లు, భద్రతా వాల్వులు వంటి కీలక అంశాలపై యాజమాన్యాలు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తమ శాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ మాడ్యూళ్ళు, భద్రతా సూచనలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.



**భద్రతపై అవగాహన అవసరం**
**– బాయిలర్స్ డైరెక్టర్ శ్రీనివాసరావు**

"పరిశ్రమల్లో భద్రతపై యాజమాన్యాలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. మానవ ప్రాణాలకు ప్రాధాన్యమివ్వాలి" అని పేర్కొన్నారు.

**పారిశ్రామిక సంఘాలకు సూచనలు**
**– డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం. మనోహర్ రెడ్డి**

సభ ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ –"ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో సంస్థాగత భాగస్వామ్యం ద్వారా సీఐఐ, ఎఫ్ఐసీసీఐ, ఎఫ్టీసీసీఐ, ఐఎయల్ఏ వంటి పారిశ్రామిక సంఘాల సమన్వయంతో హైరిస్క్ ఫ్యాక్టరీలపై సుస్థిరమైన అవగాహన ఏర్పడుతోంది" అని వివరించారు.

**100కి పైగా యాజమాన్యాల హాజరు**

ఈ సమావేశంలో బాయిలర్స్, కార్మిక, కాలుష్య నియంత్రణ బోర్డు, అగ్నిమాపక శాఖ, పరిశ్రమలు శాఖల అధికారులు పాల్గొనగా, జిల్లాలోని వందకి పైగా హైరిస్క్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు హాజరయ్యారు. వారు భద్రతా ప్రమాణాలపై ప్రాక్టికల్ సూచనలు, మార్గదర్శకాలు అందుకున్నారు.

# నులిపురుగుల నివారణకు సర్వసిద్ధం

### జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశాలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 7):** పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడంలో నులిపురుగుల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అన్ని శాఖల సమన్వయం కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. ఆగస్టు 11న జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ– "పేగుల నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదలలో జాప్యం వంటి అనేక సమస్యలు ఏర్పడతాయి. అల్బెండాజోల్ మాత్రల పంపిణీ ద్వారా ఈ సమస్యను సమూలంగా నివారించవచ్చు. జిల్లాలో 1–19 సంవత్సరాల వయస్సు గల 8,54,200 మంది పిల్లలకు మందులు అందేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలి" అని స్పష్టం చేశారు. హాజరుకాని పిల్లలకు ఆగస్టు 18న మాప్–అప్ డే నిర్వహించాలని సూచించారు.

**ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో..**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీలు, బాల గృహాలు, హాస్టల్స్, మతపాఠశాలలు, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, వొకేషనల్ కాలేజీల్లో చదువుతున్నవారితో పాటు పాఠశాలకు వెళ్లని పిల్లలందరికీ ఈ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం ఫిబ్రవరి 2016 నుండి అమలులో ఉంది.

**HMISకి యాక్టివ్ రిపోర్టింగ్ ముఖ్యం**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. సి ఉమా గౌరి మాట్లాడుతూ – "ఒక్కరోజే లక్షల మందికి మాత్రలు ఇవ్వాలంటే సమర్థవంతమైన ప్రణాళిక అవసరం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల సహకారం ద్వారా HMISలో యాక్టివ్ రిపోర్టింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఐఈసీ కార్యక్రమాలు, స్క్రీనింగ్, అవగాహన కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అన్నారు.

**అన్ని శాఖల సమిష్టి కృషితో..**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొంటూ–

"ఆరోగ్య, పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల సమిష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలలకూ విస్తరించాలి. ప్రతి అర్హులైన బాలునికి మందు చేరేలా నిర్దేశిత చర్యలు తీసుకోవాలి."అని అన్నారు.

# పర్వతాపూర్లో వైభవంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి పునఃప్రతిష్టా మహోత్సవం...

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 7 :**పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని పర్వతాపూర్‌లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ పునఃప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రతిష్టా మహోత్సవాలు నరేష్ శర్మ వేదపండితుల బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. గురువారం గణపతి పూజ, ఆవాహిత పూజ, అమ్మవారికి విశేష అస్టోత్తర ఘటాభిషేకం, ధాన్యాధి వాసం, ధ్యాన్యాధివాసాంగ హెూమ కార్యక్రమాలు. అనంతరం నివేదన, మంగళహారతి, మంత్రపుష్పం పూజలతో పాటు సాయంత్రం శయ్యాధివాసం, ఫలపుష్పాధివాసం ఆవాహిత, ఆదివాసంగ హెూమాలు, ప్రదోష పూజ, రాజోపచార దర్బారు సేవలు నిర్వహించారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఈ మహెూత్సవాలు శుక్రవారం వరకు జరుగుతాయని దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు.



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురప్రముఖులు

# సకాలంలో పన్నులు చెల్లించి, మున్సిపల్ అభివృద్ధికి దోహదపడండి...: కమిషనర్ జ్యోతి



బిల్ కలెక్టర్ రాం రెడ్డికి ఇంటి పన్ను చెక్కును అందజేస్తున్న దాసరి గోపాల్ రెడ్డి

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** ప్రజలు చెల్లించే పన్నులతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని తూముకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ కు చెందిన దాసరి గోపాల్ రెడ్డి 2,92,156/- ఇంటి పన్ను చెల్లించడంతో కమిషనర్ జ్యోతి ఆయనను అభినందించారు.

సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ......... పట్టణ ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని, పన్నుల చెల్లింపు తోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిది నిరుపేదలకు వరం లాంటిది...

● ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్



బాధితునికి చెక్కు అందజేస్తున్న నర్సింలు యాదవ్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగష్టు07):**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ జగన్ గూడ గ్రామానికి చెందిన పురుషోత్తం రాజు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.24 వేల చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలని అన్నా రు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇర్రి రవీంద్ర్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, యువజన అధ్యక్షుడు ఆదిల్ పాల్గొన్నారు.

# సబ్సిడీ స్పింకార్ల పంపిణీ

### మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి....




**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు 07):** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంఐపి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులకు తుంపరా సేద్యం కింద 30 యూనిట్ల సింక్లర్ పైపులు 90% శాతం సబ్సిడీలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపిడివో శ్రీనివాస్, హార్టికల్చర్ హెచ్ ఓ సురేందర్ నాథ్, జైన్ కంపెనీ డీలర్ రాజప్ప, మాజీ ఎంపీపీ పటేల్ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగం వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం
# బిఎంఎస్ నిరంతరం పోరాటం

● ప్రావిడెండ్ ఫండ్ దుర్వినియోగంపై సిబిఐ దర్యాప్తు చేయాలి.

● బొగ్గు గనుల భారత మజూర్ సంఘ్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి.




సమావేశంలో మాట్లాడుతున్న బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ బోర్డు బిఎంఎస్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి.

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 7**

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గనుల కార్మిక హక్కుల కోసం భారత మజ్దూర్ సంఘ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బిఎంఎస్ బొగ్గు గనుల ఇంచార్జ్. ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం పీర్జాదిగూడలో బొగ్గు గనుల పెన్షనర్స్ ద్వితీయ వార్షిక మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... సింగరేణి లో పదవి విరమణ పొందిన కార్మికుల కనీస పెన్షన్ రూ.5000 వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ఫించన్ అందించాలని మరో వైపు కార్మికుల ఆరోగ్యం కోసం హైదరాబాద్, హన్మకొండ, కరీంనగర్ ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, మేడికల్ అవుట్లెట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏంతైన ఉందన్నారు. ఉద్యోగ సమయంలో కార్మికులు చెల్లించిన ప్రావిడెండ్ ఫండ్ నిధిలో అవకతవకలు జరిగాయిని దీనికి ప్రోవిడెండ్ ఫండ్ బోర్డు సభ్యులు కారణమని స్పష్టం చేశారు. ఈ విషయంపై బిఎంఎస్ లోతుగా అధ్యాయనం చేసిందని బిఎంఎస్ కృషి వల్లనే పెన్షనర్లకు ప్రస్తుతం సరైన న్యాయం జరిగుతోందన్నారు. కార్మికుల డబ్బును దుర్వినియోగానికి పాల్పడ్డ సంస్థ బాధ్యులపై సిబిఐ ఎంక్వరీ నిర్వహించి పోత్తును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కోల్ ఇండియా. సింగరేణిలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందిన రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో రిక్రుర్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉత్పత్తిలో కాంట్రాక్ట్, రెగ్యూలర్ ఉద్యోగుల మధ్య 50-50 ఉత్పత్తి ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికుల ఉద్యోగ భద్రత నేపథ్యంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్కు స్వస్తి పలికి భుగర్భ మైనింగ్ చేయాలన్నారు. భూగర్భ మైనింగ్తో ఏలాంటి వాతవరణం కాలుష్యం ఉండదన్నారు. ప్రోవిడెండ్ ఫండ్ బోర్డులో ఉన్న అవినీతి తిమింగలలా కుంభ కోణంపై బిఎంఎస్ పోరాటం కొనసాగి స్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పెన్షనర్ల పలు సమస్యలపై పలు తీర్మనాలు చేసి సభ్యులు ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియాలోని పదవి విరమణ పొందిన కార్మికులు పాల్గోనగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్, పెన్షన్ వెల్ఫర్ ప్రతినిధి మండ రమాకాంత్, ఆల్ ఇండియా ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుడు రాజారెడ్డి, రవీంద్రావు, టి.ఉమాకర్. కొమరయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం చంద్రమౌళికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు

● మంత్రి తుమ్మలచే రూ. 25వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం అందుకున్న కొల్కులపల్లి చేనేత కళాకారుడు చంద్రమౌళి ● అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చంద్రమౌళికి అభినంధనలు తెలిపిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న గుర్రం చంద్రమౌళి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07):** రాష్ట్ర ప్రభుత్వం జౌళిశాఖ ఆధ్వర్యంలో ప్రతిభకలిగిన చేనేత కళాకారులకు అందించే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన గుర్రం చంద్రమౌళికి ఎంపికయ్యారు. హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల పీపుల్స్ ప్లాజాలో గురువారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలలో రాష్ట్ర వ్యవసాయశాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతులమీదుగా చేనేత కళాకారుడు గుర్రం చంద్రమౌళి అవార్డును అందుకున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సహజ రంగులతో కొత్త కొత్త డిజైన్లతో ఇక్కత్ పట్టుచీర నేసిన చేనేత కళాకారుడు కొల్కులపల్లి గ్రామానికి చెందిన గుర్రం చంద్రమౌళి రాష్ట్రస్థాయి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు రంగారెడ్డి జిల్లా నుంచి ఎంపిక కావడం ఆనందంగా వుందని, రాష్ట్రస్థాయి అవార్డు మాడ్గుల మండలానికి చెందిన కళాకారుడు దక్కించుకోవడం పట్ల బికెఆర్ హర్షం వ్యక్తం చేస్తూ చంద్రమౌళికి అభినంధనలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుడు గుర్రం చంద్రమౌళికి రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో కలిసి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కింద 25 వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారని వివరించారు.అదే విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు అందుకున్న గుర్రం చంద్రమౌళినీ మాడ్గుల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మసున అశోక్‌నేత, పద్మశాలి సంఘం నాయకులు మసున జానయ్యనేత, మసున విష్ణునేత, మసున వినోద్‌నేతలు అభినందించారు.

# శ్రీ నేతాజీలో రక్షాబంధన్ వేడుకలు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 7):
కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రక్షాబంధన్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీ నేతాజీలో రక్షాబంధన్‌లో పాల్గొన్న విద్యార్థులు

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07):** మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శివ రెడ్డి పేట పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన క్రమంలో భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. వర్షాలతో భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థ కావలసిన మరమత్తు పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను, వారి కావలసిన అవసరాలపై అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి. ప్రకాష్‌లు ఉన్నారు.

## చేనేత కార్మి కులు భీమ చెక్కులను అందజేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**గండిపేట్ మేజర్ న్యూస్ ( ఆగస్ట్ 07)** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నెక్లెస్ ప్లాజా లో చేనేత కార్మికులకు భీమా చెక్కులను అందజేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్ నేత, టిపిసిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మస్న రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

● జల్ పల్లిలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ నాయకులు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరితో కలిసి జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీలో ఉన్న లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన లబ్ధిదారులు ఏండ్ల తరబడి ఎదురు చూడగా, నూతన రేషన్ కార్డుల పంపిణీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ మేనేజర్ అర్షద్,రేషన్ దుకాణ డీలర్లు, జల్ పల్లి ఐఎన్ టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్, స్థానిక నాయకులు బాబు, నవాజ్, శ్రీకాంత్, బబ్లు, మహిళ నాయకురాలు, రేషన్ కార్డ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణం ఎగురాలి : బుద్ధి శ్రీనివాస్ పటేల్

## హర్ ఘర్ తిరంగా కార్యశాలలో మేడ్చల్ రూరల్ బీజేపీ చురుకుదనం

**షామిర్ పేట,మేజర్ న్యూస్( ఆగస్టు 7):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా ఉద్యమాన్ని పురస్కరించుకుని మేడ్చల్ రూరల్ బీజేపీ శాఖ ఆదర్శంగా నిలిచింది. ఈ ఉద్యమంలో భాగంగా గురువారం షామీర్పేట్‌లోని ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి కార్యశాల ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ – “హర్ ఘర్ తిరంగా కేవలం పతాక ప్రదర్శన కాదు. ఇది దేశం పట్ల గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తపరిచే కార్యక్రమం. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావన ప్రజల్లో బలపడాలి” అని తెలిపారు.అలాగే విభజన గాయాల స్మృతి దినాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు పాల్గొన్నారు.

ఎస్టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మిడి శోభా రెడ్డి,నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు చిత్తరంజన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుగుణా రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కొల్లపుడి విజయలక్ష్మి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎరదాల మహేందర్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, పాతూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లాలోని వివిధ మోర్చాల అధ్యక్షులు, మండలాల, మున్సిపాలిటీల, కార్పొరేషన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న బీజేపీ రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్

అలాగే...

హర్ ఘర్ తిరంగా అభియాన్ మేడ్చల్ రూరల్ జిల్లా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్,కో కన్వీనర్ నంద్యాల శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలి

## : ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 07):** విద్యార్థులు స్థానికేతర ప్రాంతాలలో సీటు వచ్చిన చదవడానికి సిద్ధపడాలని, దీని ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ పాటు వివిధ ప్రాంతాల విద్యార్థులతో కలసి చదువుకోవడం వలన వివిధ రకాల సంస్కృతులు సాంప్రదాయలపై అవగాహన పెంపొందిందుతుందని, ఇది జీవితంలో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి కేపాల్‌లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన జూనీయర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకోని దానికి అనుగుణంగా నడుచుకోవాలని, లక్ష్యం లేకపోతే అయోమయంలో పడిపోతారని తెలిపారు. డాక్టర్స్ చదవడానికి ఇది మంచి తరుణమని, దేశంలోనే అత్యధికంగా మెడికల్ కళాశాలలు ఉన్న రాష్ట్రం మన తెలంగాణ అని, ప్రతి జిల్లాలో ఒకటి రెండు మెడికల్ కళాశాలలు ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులకు ఎక్కడా సీట్ వచ్చినా ఏ రాష్ట్రంలో వచ్చిన చదవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకొని ఎన్ఐటి, ఐఐటి టాప్ కళాశాలలో సీట్ సాధించే విధంగా చదువుకోవాలని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఠాకూర్ కిషన్, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా పంచాయతీ అధికారి. పి. జయసుధ



సమావేశంలో మాట్లాడుతున్న సమావేశంలో మాట్లాడుతున్న
జిల్లా పంచాయతీ అధికారి జయసుధ

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః**

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి. పి. జయసుధ పేర్కొన్నారు. గురువారం దోమ గ్రామపంచాయతీని అకస్మికంగా రికార్డులు, నర్సరీ, ఎస్ డబ్ల్యూ ఎం షెడ్డు కంపోస్ట్ ఎరువు నర్సరీ పల్లె ప్రగతి వనం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో పనులు చేయించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులను ఆదేశించారు.

అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మాణం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు.

ఉపాధిహామీ ద్వారా ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటించాలని వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా,ఆర్,బుల్ యస్ ఎఈ రవి,ఏపీవో నర్సింలు, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు రవీందర్ రెడ్డి, రాజేష్,రవికుమార్, చంద్రశేఖర్,వాణి, సంతోషి, అంజమ్మ, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది.



# మహేష్ కుమార్‌కు డాక్టరేట్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామానికి చెందిన అంతయ్య మూడవ కుమారుడు ఆర్. మహేష్ కుమార్ హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ డాక్టర్ జగదీశ్వర్ రావు పర్యవేక్షణలో చైల్డ్ అడాప్షన్ అండ్ ఫామిలీ ఇంటిగ్రేషన్ ప్రాసెస్ అనే అంశంపై సుదీర్ఘమైన పరిశీలన నిర్వహించి తన పరిశోధనలను సమర్పించడంతో ఆయనకు డాక్టరేట్ వరించింది. తన ప్రాథమిక విద్యను పట్లూరు గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ చిలుకూరు, డిగ్రీని శ్రీ అనంత పద్మ నాభ డిగ్రీ కాలేజీ వికారాబాద్‌లో చదివారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ను ఆర్ట్స్ కళాశాల నుండి పూర్తి చేసారు. తల్లి దండ్రుల కష్టాన్ని గుర్తించి గ్రామీణ ప్రాతం లో వనరులను సద్వినియోగం చేసుకొని చదువులో రాణిస్తూ డాక్టరేట్ సాధించాడు. కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వికారాబాద్ జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ ప్రొగ్రాము అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

# ఈదురు గాలులకు ధ్వంసమైన కోళ్ల ఫారం షెడ్డు



ఈదురు గాలులకు ధ్వంసమైన కోళ్లఫారం షెడ్డు

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః** దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల రాఘువేం దర్ రెడ్డి జీ వ నో పా ధి కి నిర్మించుకున్న కోళ్ల ఫారం షెడ్ గురువారం రోజు సాయంత్రం ఈదురు గాలివానకు నేలకూలింది. భారీ ఈదురు గాలులు వీచడంతో రేకుల పై కప్పు పూర్తిగా ధ్వంసం అయింది. అందులో ఉన్న కోడి పిల్లలు వర్షానికి ఈదురుగాళ్లకు మృతి చెందాయి. దీంతో అతనికి తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. బ్యాంకు నుంచి లోన్ తెచ్చుకొని నిర్మించుకున్న కోళ్ల ఫారం పూర్తిగా దెబ్బ తినడంతో బ్యాంకుకు డబ్బులు ఎలా కట్టాలో కన్నీటి పర్వంతో మునిగిపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్‌ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టై లెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

- పైరవీలు, కుటుంబ పాలన కోసమే పార్టీలు మారిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- ప్రతిపక్ష పార్టీలను తిట్టడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం**




**చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటు పడిందని, పైరవీలు, కుటుంబ పాలన కోసమే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీలు మారారని మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం విమర్శించారు. చేవెళ్లలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటుం డిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సొంత పార్టీ ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని ఆశపడి ఓట్లు వేసిన ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. అది, కారంలోకి రాకముందు 6 గ్యారంటీలు అమలు చేస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని విమర్శించారు. అధికారంలో కొచ్చి రెండేలవుతున్న ఎక్కడ తట్టెడు మట్టి తీయలేదని, రోడ్లు, వంతెనలు, ప్రాజెక్టులు, రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, గ్రామాల్లో సర్పంచులు లేక ప్రజలు తమ బాధలను ఎవరికి చెప్పుకోవలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని చెబుతున్న ముఖ్యమంత్రి కేంద్రం నుంచి రంగారెడ్డి జిల్లాకు ఎన్ని నిధులు వచ్చాయో తెలుసుకోవాలని సూచిం చారు. గతంలో ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారిని మంజూరు చేయిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మళ్ళీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ అయినా తర్వాతనే రోడ్డు పనులు మొదల య్యాయన్నారు. కేంద్రం నుంచి చేవెళ్ల నియోజకవర్గానికి రూ 3కోట్ల 70 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంచి వ్యక్తిని ఎంచుకుంటే పాలన ఎలా ఉంటుందో విశ్వేశ్వర్ రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. శంకర్ పల్లి నుంచి మోమిన్ పేట్ వరకు నాలుగు లైన్ల రోడ్డు, నాగర్ గూడ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు వెడల్పుకు కృషి చేనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తుందన్నారు. స్వంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీలు మారారని, పార్టీలు మారడమే తప్ప జిల్లాకు, నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలని సూచించా రు. పదవుల కోసం పార్టీలు మారిన వారు బిజెపిపై నిందలు వేయడం సరికాదన్నారు. అభివృద్ధి కోసమంటూ కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే రెండేళ్లు కావస్తున్నా ఎం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుపలన్నారు. పైరవీలు, కుటుంబ పాలన కోసం పార్టీలు మారారని, సిగ్గులేని రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. స్వంత ప్రయోజనాల కోసమే తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల మీదుగానే కొడంగల్ వెళ్తారని, రోడ్ల పరిస్థితులు దారుణంగా ఉన్నాయని రోడ్లకు రీబిటి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొయినాబాద్‌లో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, మండల అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్, సీనియర్ నాయకులు జి. వెంకట్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, నాయకులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జై శంకర్, పత్తి సత్యనారాయణ, అశోక్, జై సింహ రెడ్డి, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## కీ.,శే చీకటిమర్ల విశ్వనాధం గుప్తా ప్రథమ వర్ధంతి

**హాజరైన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




వికారాబాద్ మేజర్ న్యూస్(ఆగస్టు07):వికారాబాద్ పట్టణానికి చీకటిమర్ల విశ్వనాధం గుప్తా సేవలు మరవలేనివని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ చీకటిమర్ల విశ్వనాధం గుప్తా ప్రధమ వర్ధంతి సంస్మరణ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రధమ వర్ధంతి సందర్భంగా చీకటిమర్ల విశ్వనాధం గుప్తా చిత్రపటానికి పులామాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఒక మనిషి ఎన్ని రోజులు బ్రతికమన్నది గొప్ప కాదని,వారు చేసిన మంచి ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గా ఆయన చేసిన సేవలు మరో 20 సంవత్సరాలు పట్టణ ప్రజలు గుర్తు ఉంటుందన్నారు.తన ప్రాంతానికి మేలు చేయాలనే లక్ష్యం

## కేసీఆర్ పథకాలు చెరిపితే చేరిగేవి కాదు

**బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎస్.డీ గాయాజ్**

వికారాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు07):
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలు చెరిపితే చేరిగేవి కావని,కంటి వెలుగు పథకం ప్రవేశ పెట్టి ఎంతో మందికి మేలు చేస్తే,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కంటి వెలుగు అద్దాలను చెత్త కుప్పలో పారవేయడం దుర్మార్గపు చర్య అని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.డి గాయాజ్ గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి సమీపంలో ఉన్న చెత్త కుప్పలో కంటి అద్దాలను పారవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.డి గాయాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను చూస్తేనే భయపడుతుందని,ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను మాత్రమే అమలు చేస్తుందన్నారు.కంటి వెలుగు అద్దాలపై కేసీఆర్ చిత్రం ఉండటంతో వాటిని పార వేయడం జరిగిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాధనం వృధా చేయడం అలవాటుగా మారిందని,అందుకే ప్రజాధనం అయ్యిన కంటి వెలుగు అద్దాల సెట్లను పారవేసిందన్నారు.

కంటి పరీక్షలు చేసే డాక్టర్స్ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండటం లేదని,ఇంకా పేద వారికి కంటి పరుక్షలు చేద్దామని ప్రభుత్వానికి ఎం గుర్తుకు వస్తుందని ఆరోపించారు.కేసీఆర్ ను ప్రజలు ఎప్పుడు మర్చిపోయే ప్రసక్తి లేదని, ఇంటింటికి మిషన్ భగీరథ ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి






మాత్రమే కన్పిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నీచమైన రాజకీయం చేయవద్దని మండిపడ్డారు.

## ఉత్తమ గ్రామం నుంచి 'ఉత్తిత్తి' గ్రామంగా.. మునీరాబాద్ దుస్థితిపై మాజీ సర్పంచుల ఆవేదన

- పన్నుల వసూలుపై శ్రద్ధ.. ప్రజా అవసరాలపై నిర్లక్ష్యం
- అధికారులపై మండిపాటు



**మేడ్చల్ మేజర్ న్యూస్(ఆగస్టు,07):**
ఒకప్పుడు ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందిన మునీరాబాద్, మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అపరిశుభ్రత, అధికారుల పర్యవేక్షణ లోపాలతో అభివృద్ధి నుంచి దూరమై 'ఉత్తిత్తి' గ్రామంగా మారిందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పన్నుల వసూలుపై అధికారుల దృష్టి ఉన్నా, ప్రజా సమస్యల పరిష్కారంలో మాత్రం అలసత్వం కనిపిస్తోందని వారు విమర్శించారు.
గురువారం మునీరాబాద్ వార్డ్ కార్యాలయంలో వార్డ్ అధికారి యశ్వంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ సర్పంచులు చిట్టిమిల్ల గణేష్ నేత, కైరంకొండ గణేష్ నేత, గూడూరు శ్రీనాథ్ రెడ్డి తదితరులు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**వారు సమావేశంలో పేర్కొన్న ప్రధాన సమస్యలు ఇవే:**

- వైకుంఠధామం పరిసరాల్లో దెబ్బతిన్న గోడలకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
- డంపింగ్ యార్డ్‌ను శుభ్రపరచి వినియోగంలోకి తేవాలి.
- నర్సరీ (4 ఎకరాలు), పార్క్‌ను పునరుద్ధరించాలి.
- క్రీడా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించి విద్యార్థులకు, క్రీడాకారులకు ఉపయోగపడేలా మార్పులు చేయాలి.
- మెయిన్ రోడ్డును ప్రతిరోజూ, అంతర్గత రోడ్లను వారానికి ఒకసారి శుభ్రపరచాలి.
- రోడ్లపైకి నీరు వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.
- ప్రతి వీధికి ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయాలి.
- నెలకు కనీసం మూడుసార్లు దోమల మందు పిచికారి నిర్వహించాలి.
- ఇంటింటికీ చెత్త సేకరణ వాహనం రావాలి. గల్లీలలో చెత్త వేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి.

ఈ అంశాలపై సమావేశంలో పాల్గొన్న వారంతా సమగ్రంగా చర్చించగా, పరిష్కార మార్గాలు కూడా సూచించారు. అనంతరం గ్రామ సమస్యలపై లిఖిత పూర్వకంగా నివేదికను వార్డ్ అధికారికి అందజేశారు. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అధికారి హామీ ఇచ్చారు.గ్రామ సమస్యలపై స్పందించిన వార్డ్ అధికారికి గ్రామస్థులు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బలరాం రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ఏనుగు నాగరాజు రెడ్డి, కుతాడి నరేందర్, గ్రామస్తులు బాలరాజు, సురేష్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, వీరేష్, నాగరాజు, నరేష్, యాదగిరి, మాధవరెడ్డి, వెంకటేష్, శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి



సమాజంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి

**మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో మండల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుండి 0 నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలం దరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ యాదమ్మ, అంజమ్మ ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.